సామాజిక ఉద్యమాలకు ఆద్యుడు

● మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శం ● పూలే జయంతి కార్యక్రమంలో చిత్రపటాలకు నివాళులర్పించిన ప్రముఖులు ● అక్షర జ్ఞానాన్ని పంచింది ఆయనేనని కొనియాడిన నాయకులు

జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

నివాళులర్పిస్తున్న రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, అనిల్‌కుమార్‌యాదవ్

నారాయణగూడలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ మహాలక్ష్మి

పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొన్న క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, సంతోష్‌గౌడ్

హిమాయత్‌నగర్: దేశంలోని నిమ్నకులాల అభ్యున్నతి కోసం కృషిచేస్తూ.. విద్యతోనే సమాజం ప్రగతి సాధిస్తదని చాటి చెప్పిన మహనీయుడు జ్యోతిరావుపూలే అని హిమాయత్‌నగర్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మి అన్నారు. గురువారం నారాయణగూడలో పూలే చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జి.రామన్‌గౌడ్, మహేశ్, అరుణ్‌కుమార్, ఉమామహేశ్, శ్రీనివాస్, కిషన్‌గౌడ్, ప్రియారాజ్, సాయి, అఖిషేక్, శేఖర్, శారద, కొండయ్య పాల్గొన్నారు.

– సామాజిక న్యాయం జరగాలని కలలు కన్నది పూలే అని తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి(డీహెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు మారుపాక అనిల్‌కుమార్ అన్నారు. హిమాయత్‌నగర్‌లోని మఖ్దూం భవన్‌లో పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు కాంతయ్య, శ్రీరాములు, అంజయ్య, దశరథ్, నరసింహ, సురేందర్, కృష్ణ, విజయ్ పాల్గొన్నారు.

– హిమాయత్‌నగర్ వైజంక్షన్ వద్ద పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు కార్యక్రమంలో నాయకులు కె.శ్రీధర్, పి.ప్రసాద్, విజయతులసీ, వేణుగోపాల్, భార్గవిరెడ్డి, మాధవి, తుల్జారాం, అనిల్, వెంకటేశ్, శాంతికుమారి, సుధాకర్ పాల్గొన్నారు.

అసమానతలను రూపిమాపిన యోధుడు...

వ్యవసాయ యూనివర్సిటీ: రాజేంద్రనగర్ ప్రొ.జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మహాత్మ పూలే జయంతిని ఘనంగా జరిపారు. రిజిస్ట్రార్ డాక్టరర్ వెంకటరమణ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సమాజంలో నెలకొన్న అసమానతలను రూపుమాపిన యోధుడు పూలే అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బోధనా, బోధనేతర సిబ్బంది. వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ భవన్‌లో...

బంజారాహిల్స్: తెలంగాణ భవన్‌లో జరిగిన జ్యోతిబాపూలే జయంతిలో బీఆర్ఎస్ ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సంఘసంస్కర్త, సామాజిక తత్త్వవేత్తగా, సమ సమాజ స్థాపన కోసం ఆహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి పూలే అని కొనియాడారు.

ఖైరతాబాద్ లైబ్రరీ సర్కిల్‌లో...

ఖైరతాబాద్: ఖైరతాబాద్ లైబ్రరీ సర్కిల్‌లో బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ మధుకర్‌యాదవ్ ఆధ్వర్యంలో పూలే జయంతి జరిగింది. ముఖ్యఅతిథులుగా ఎంపీలు ఆర్.కృష్ణయ్య, అనిల్‌కుమార్‌యాదవ్ హాజరై నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు గంగాధర్, కార్యదర్శి మంత్రి సచ్‌దేవ్, మహేందర్ బాబు, మహేశ్‌యాదవ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

మణికొండ మున్సిపాలిటీ పరిధిలో..

మణికొండ: బలహీనవర్గాల పూలే ఆశయ సాధనకు నేటి యువత ముందుండాలని రాజేంద్రనగర్ మాజీ ఎంపీపీ తలారి మల్లేశ్ ముదిరాజ్ అన్నారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఇన్‌చార్జి శ్రావణ్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వర్సిటీ ఉద్యోగులు

బోరబండ వీకర్‌సెక్షన్‌లో...

ఎర్రగడ్డ: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ బోరబండ వీకర్‌సెక్షన్‌లో జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు విజయ్‌కుమార్, ఎడీ మధు, బాబూరావు, యూసుఫ్, దేవమని, రహమత్ బాబానాయక్ పాల్గొన్నారు.

కుల నిర్మూలన ఉద్యమాలకు బీజం...

జూబ్లీహిల్స్: ఆధునిక యుగంలో కుల నిర్మూలన ఉద్యమాలకు బీజం వేసిన సామాజిక విప్లవ యోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని జూబ్లీహిల్స్ కాంగ్రెస్ నాయకుడు నవీన్‌యాదవ్ పేర్కొన్నారు. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అనే సామాజిక భావనను పెంపొందించిన దార్శనికుడు పూలే అని ప్రముఖ సంఘ సేవకుడు చిన్న శీశైలంయాదవ్ పేర్కొన్నారు. ఖైరతాబాద్ విశ్వేశ్వరయ్య భవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ సారథ్యంలో జరిగిన వేడుకల్లో చిన్న శీశైలంయాదవ్‌ను, కాంగ్రెస్ నాయకుడు వి.నవీన్‌యాదవ్‌ను జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సన్మానించారు.

భారత ఉపఖండంలో...

మైలార్‌దేవ్‌పల్లి: భారత ఉపఖండంలో సామాజిక న్యాయం, మహిళా సాధికారత ఉద్యమాలకు ఆద్యుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని నవయువ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, సంఘ సేవకుడు సంతోష్‌గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ సాయిబాబానగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో క్లబ్ ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు. పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. వారు మాట్లాడుతూ.. దేశంలో అందరికీ అక్షర జ్ఞానాన్ని పంచిన తొలి సామాజిక విప్లవకారుడు అని అన్నారు. తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువు చెప్పించి, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. చదువులతోనే సమన్వాయం, అభివృద్ధి సాధ్యమని నమ్మిన మహాత్ముడు అని కొనియాడారు. పూలే దంపతుల మార్గంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో భూషణ్, అంగన్‌వాడీ టీచర్లు భానుప్రియ, సుజాత, సరిత, సునీత, అమృత పాల్గొన్నారు.

మణికొండలో పాల్గొన్న మాజీ ఎంపీపీ తలారి మల్లేశ్‌ముదిరాజ్ తదితరులు

హిమాయత్‌నగర్‌లోని మఖ్దూం భవన్‌లో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

హిమాయత్‌నగర్ వైజంక్షన్ వద్ద పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

సామాజిక శ్వేతపత్రం విడుదల చేయాలి

ఉస్మానియా యూనివర్సిటీ, ఏప్రిల్ 11: తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు ఎంపీ టికెట్ ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రగతిభవన్‌కు మహాత్మా పూలే పేరు ఎందుకు పెట్టారో చెప్పాలని సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎస్‌టీఎస్ఏ) రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ల అజయ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే సామాజిక శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఎస్‌టీఎస్ఏ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాళ్ల అజయ్ మాట్లాడుతూ.. ఆధునిక భారత సామాజిక వ్యవస్థలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తమ భానిసత్వాన్ని మొదటిసారిగా గుర్తు చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం పాటించడం లేదని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి ఎంపీ టికెట్ కూడా కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సామాజిక సమతూకాన్ని పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు నాగేశ్వర్‌రావు, మనోజ్, సుమంత్, అంజి, సురేశ్, రమేశ్, మహేశ్, హరీశ్, నవీన్, మధు, వంశీ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

డబ్బులు డిమాండ్ చేసిన హిజ్రాకు రిమాండ్

బొల్లారం,ఏప్రిల్ 11:తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో లోతుకుంట సిగ్నల్ వద్ద దుకాణదారులను, వాహనదారుల నుంచి బలవంతంగా డబ్బులు డిమాండ్ చేస్తున్న ఓ హిజ్రా తో పాటు, మరో బాలుడిని తిరుమలగిరి పోలీసులు రిమాండ్‌కు తరలించారు. తిరుమలగిరి పోలీసుల కథనం ప్రకారం.. లోతుకుంట సిగ్నల్స్ వద్ద గురువారం దుకాణదారుల నుంచి బలవంతంగా డబ్బులు డిమాండ్ చేయడంతో బాధితులు టాస్క్‌ఫోర్సు పోలీసులకు, 100 డయల్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన టాస్క్‌ఫోర్సు, తిరుమలగిరి పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని హిజ్రాను రిమాండ్‌కు, బాలుడిని జువైనల్ హోమ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

మంచినీటి సమస్య రాకుండా చూడాలి

బండ్లగూడ జాగీర్ కమిషనర్ శరత్‌చంద్ర

జలమండలి సిబ్బందితో సమావేశమైన కమిషనర్ శరత్‌చంద్ర

బండ్లగూడ, ఏప్రిల్ 11: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలకు మంచినీటి సమస్యలు రాకుండా చూసుకోవాలని జలమండలి సిబ్బందిని కమిషనర్ శరత్‌చంద్ర ఆదేశించారు. గురువారం ఆయన కార్పొరేషన్ పరిధిలోని జలమండలి అధికారులు, సిబ్బంది, లైన్‌మెన్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ.. తాగునీటి సరఫరాను సక్రమంగా చేయాలని సూచించారు. నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల నుంచి నీటి కోసం ఎలాంటి ఫిర్యాదులు అందినా.. వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

వాహనాలు చోరీ.. యువకుడు అరెస్టు

మల్కాజిగిరి, ఏప్రిల్ 11: ద్విచక్ర వాహనాలు చోరీచేసి తప్పించుకు తిరుగుతున్న ఓ యువకుడిని మల్కాజిగిరి పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం.. కర్ణాటక రాష్ట్రంలోని బసవ కల్యాణ్‌కు చెందిన మిథున్ పటేల్(28) నగరానికి వచ్చి మల్కాజిగిరిలో ఉంటూ.. ఫ్రూట్ షాపులో పనిచేస్తున్నాడు. వ్యసనాలకు బానిసై డబ్బు సరిపోక పోవడంతో చోరీలు చేస్తున్నాడు. కాగా.. గురువారం మౌలాలి జెడ్‌టీఎస్ చౌరస్తాలో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అటుగా వచ్చిన వాహనాన్నిఅపి ప్రశ్నించగా బైక్‌ల చోరీ విషయం బయటపడింది. అతడి నుంచి రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని, రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

బీసీని ముఖ్యమంత్రి చేసుకోవాలి

- అదే మన నినాదం కావాలి
- మహాత్మా జ్యోతిబాపూలే జయంతిలో వక్తలు
- హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

ఖైరతాబాద్, ఏప్రిల్ 11: 'దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బీసీలు ముఖ్యమంత్రులుగా పనిచేశారు.. కాని ఉమ్మడి రాష్ట్రంతో పాటు తెలంగాణలోనూ ఆ పదవికి నోచుకోలేదు.. ఇక బీసీ ముఖ్యమంత్రే మన నినాదం కావాలని' అని వక్తలు స్పష్టం చేశారు. ఖైరతాబాద్‌లోని విశ్వేశరయ్య భవన్ ఆడిటోరియంలో నిర్వహణ కమిటీ చైర్మన్ చిన్న శ్రీశైలంయాదవ్ అధ్యక్షతన పూలే జయంతి జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర చిరంజీవులు, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేశ్‌చారి, తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్‌తో కలిసి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ జాతీయ మ్యానిఫెస్టోలోనే దేశంలో సమగ్ర కులగణన నిర్వహిస్తామని స్పష్టంగా పొందుపర్చిందన్నారు. బీసీ కులగణన కోసం అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామని, రూ.150 కోట్లు వెచ్చిస్తూ జీవో జారీ చేశామని గుర్తుచేశారు. శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. పూలే విగ్రహాన్ని నగరంలో ఏర్పాటు చేయాలని, ఐదెకరాల్లో బీసీభవన్ నిర్మించాలన్నారు. నేతలు కుల్కచర్ల శ్రీనివాస్, నవీన్‌యాదవ్, పల్లె లక్ష్మణ్‌గౌడ్, వేముల వెంకటేశం, శ్యామ్ కుర్మ, మహేశ్‌యాదవ్, విక్రమ్‌గౌడ్, యాదగిరి, మణిమంజరి, కోల శ్రీనివాస్, ఈశ్వరమ్మ, శ్రీనివాస్‌గౌడ్, శంకర్, తారకేశ్వరి, నరేందర్, మున్నూరుకాపు సంఘం గ్రేటర్ అధ్యక్షుడు ఆర్వీ మహేందర్ పాల్గొన్నారు.

మెజార్టీతో పద్మారావును గెలిపిస్తాం

సికింద్రాబాద్,ఏప్రిల్11: సికింద్రాబాద్ పార్లమెంట్‌పై గులాబీ జెండాను ఎగరవేస్తామని మెట్టుగూడ కార్పొరేటర్ సునీత అన్నారు. బీఆర్ఎస్ పార్టీ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావును మోండా మార్కెట్, టకారాబస్తీలోని ఆయన నివాసంలో గురువారం మెట్టుగూడ కార్పొరేటర్ సునీత డివిజన్ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గెలుపునకు మెట్టుగూడ నాయకులు,కార్యకర్తలందరం కలిసికట్టుగా పనిచేస్తామన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈద్ ఉల్ ఫితర్

- భక్తి భావాలను చాటిన రంజాన్ వేడుకలు
- ప్రశాంతంగా సామూహిక ప్రార్థనలు
- శుభాకాంక్షలు తెలిపిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

ఇండో అరబ్ మసీదు వద్ద ప్రార్థనలు..


జహీరానగర్‌లో ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు

బోరబండలో ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్


ఎస్పీఆర్ హిల్స్ గ్రౌండ్‌లో సామూహిక ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

జూబ్లీహిల్స్ జోన్ బృందం, ఏప్రిల్ 11: ఈద్ ఉల్ ఫితర్‌ను పురస్కరించుకొని ముస్లింలు రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో ప్రార్థనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సామూహిక ప్రార్థనలతో ఈద్గాలు, మసీదులు నిండిపోయాయి. గురువారం ఉదయం నుంచి రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో నిమగ్నమయ్యారు. యూసుఫ్‌గూడ పోలీస్ బెటాలియన్ గ్రౌండ్, రహ్మత్‌నగర్ ఎస్పీఆర్ హిల్స్ గ్రౌండ్‌లో, బోరబండ, ఎర్రగడ్డల్లో వేలాదిగా సామూహిక ప్రార్థనలు చేశారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ రహ్మత్‌నగర్‌లో బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు బషీర్ నివాసంలో ఏర్పాటుచేసిన విందులో పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నజీర్, చోటు, ఫయాజ్, కుమార్, ధనుజ పాల్గొన్నారు. బోరబండ డివిజన్ మొయిజ్ నివాసంలో ఏర్పాటుచేసిన విందులో ఎమ్మెల్యే గోపీనాథ్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. విజయ్‌కుమార్, సర్దార్, ఇర్ఫాన్, బాబునాయక్, దేవమని, రమేశ్, రెహ్మత్, పాల్గొన్నారు. యూసుఫ్‌గూడ డివిజన్‌లో కార్పొరేటర్ రాజ్‌కుమార్ పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. రహ్మత్‌నగర్‌లో కార్పొరేటర్లు సీఎన్ రెడ్డి, బాబాఫసియుద్దీన్, వెంగళరావునగర్‌లో కార్పొరేటర్ దేదీప్య, ఎర్రగడ్డలో బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్, మధురానగర్, బోరబండ, ఎస్సార్‌నగర్ పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.

జహీరానగర్‌లో...

బంజారాహిల్స్: బంజారాహిల్స్ రోడ్ నం.10లోని జహీరానగర్, ఇండో అరబ్ మసీదులో వందలాదిగా ముస్లింలు హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

పారిశుధ్య కార్మికులకు బట్టల పంపిణీ

బండ్లగూడ: రంజాన్ పండుగను పురస్కరించుకొని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాలనీల్లో పని చేసే పారిశుధ్య కార్మికులకు ఆ కాలనీ అసోసియేషన్ సభ్యులు బట్టలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఅండ్‌టీ సోషల్ వర్క్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ ఫిరాసద్ హుస్సేన్, జనరల్ సెక్రటరీ అబ్దుల్ హఫీజ్ ఖాన్, మొహమ్మద్ షఫీ, అసోసియేషన్ సభ్యులు ఆరిఫ్, కుతుబుద్దీన్, జావిద్, జఫర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

నార్సింగి, మణికొండ మున్సిపాలిటీల పరిధిలో..

మణికొండ: గండిపేట మండలం, నార్సింగి, మణికొండ మున్సిపాలిటీల పరిధిలో భక్తిశ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు జరిగాయి. నార్సింగి మున్సిపలిటీ వైస్‌చైర్మన్ వెంకటేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో చివరి ఇఫ్తార్ విందులో ముస్లింలు ఉపవాస దీక్షలను నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు షేక్ ముక్తార్, ముస్తాక్ జమీల్, మహమూద్ పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

శంషాబాద్ రూరల్: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. పవిత్ర మాసంలో ముస్లింలు ఉపవాస దీక్షలను ముగించుకొని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ, రాష్ట్ర నాయకుడు గణేశ్‌గుప్త, పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్‌లతో పాటు పలువురు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు. తొండుపల్లిలో బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ బక్క రత్నం, మాజీ ఉప సర్పంచ్ ప్రవీణ్‌గౌడ్, నాయకులు పారేపల్లి శ్రీనివాస్‌గౌడ్, రాజుగౌడ్, మంద రవి, టిల్లు పాల్గొన్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు ఎంపీటీసీలు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు నీరటి రాజుముదిరాజ్, పీఏసీఎస్ చైర్మన్ సతీశ్, శివాజీ, శ్వనాథం, మాజీ సర్పంచ్‌లు దండు ఇస్తారి, సతీశ్‌యాదవ్, సునిగంటి సిద్ధులు, చెక్కల చంద్రశేఖర్‌తో పాటు నేతలు పాల్గొన్నారు.


రంజాన్ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేస్తున్న పీఅండ్‌టీ కాలనీ అసోసియేషన్ సభ్యులు


నార్సింగిలో ముస్లింలు పెద్దలు, నాయకులు


శంషాబాద్ పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ..